వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 06 జూలై 2024


## మంత్రిని కలిసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

**రాయచోటి గ్రామీణ, జులై 5, ప్రభాతవార్త:**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డా.పాలగిరి శ్రీనివాస కుమార్ రాజు శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి జిల్లాల నుంచి రాష్ట్ర రవాణాశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే జిల్లాలో ఇలాంటి భారీ నిర్మాణాలకు అనుమతి రావడం సంతోషకరమన్నారు. అసంపూర్తిగా నిలిచిన లక్ష్మిరెడ్డిపల్లి రహదారితో పాటు జిల్లాలోని పలు అంశాలపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో చర్చించామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్ర రవాణా వ్యవస్థలో మరెన్నో మెరుగైన నూతన ఆవిష్కరణలు చేపట్టాలని శ్రీనివాస్ రాజు తెలిపారు. ఉమ్మడి జిల్లాను కలుపుతూ గువ్వల చెరువు టన్నెల్ నిర్మాణానికి సహకరించి నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గాలివీడు మాజీ సర్పంచ్ బసవరాజు, శ్రీనివాసరాజు, కసిరెడ్డి వెంకట శివారెడ్డి, బీజేపీ నాయకులు మహేష్ రాజు, సాఫ్ట్‌వేర్ ఇంజినీరు శరత్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కళను హౌసింగ్ అధికారులు నెరవేర్చాలి

**- ఘనంగా హౌసింగ్ 46వ ఆవిర్భావ వేడుకలు - జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**

**రాయచోటి, జులై 5, ప్రభాతవార్త:**

హౌసింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి పేదల సొంతింటి కలను వెరవేర్చాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిరుపేదలందరికీ ఇళ్ల కార్యక్రమం కింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే దిశలో హౌసింగ్ అధికారులు పని చేయాలన్నారు. ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఏర్పడి 46 సంవత్సరాలు పూర్తయి రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్ డే ను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించిన వంద రోజుల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లాలో పనిచేస్తున్న హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. రాబోయే రోజుల్లో గృహ నిర్మాణ సంస్థ మరింత ప్రగతిని సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ అధికారులు, సిబ్బంది కేక్ కట్ చేసి జేసీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ డీఈలు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివి

**- సహకార సంఘాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి**

**- జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్**



**రాయచోటి, జులై 5, ప్రభాతవార్త:**

మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 5న 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారులతో కలిసి అంతర్జాతీయ సహకార దినోత్సవం ప్రచార గోడపత్రికలను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఈనెల 6న జిల్లాలో ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వమానవాళి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సహకార సంఘాలు అనే నినాదంతో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని జరుపుతున్నట్లు పేర్కొన్నారు. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అమలు చేయడానికి చర్యలను వేగవంతం చేయడం, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో ప్రస్తుత మరియు చారిత్రక సహకారాన్ని ప్రదర్శించడానికి సహకార సంస్థలకు అవకాశం ఉందన్నారు. సమాజంలో సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ ప్రభావాన్ని సృష్టించి సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్లాలని జేసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురుప్రకాష్‌రావు, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, ప్రొద్దుటూరు సిటీసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మిస్సింగ్ కేసుగా నమోదు కాబడ్డ

## మహిళను ఢిల్లీ పోలీసులకు అప్పగింత

**ముద్దనూరు, జూలై 05, ప్రభాతవార్త:**

తూర్పు ఢిల్లీలో అదృశ్యమైన మైనర్ బాలికను ముద్దనూరులోని రైల్వేస్టేషన్ సమీపంలోని ఒక ఇంటిలో గుర్తించినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం తూర్పు ఢిల్లీలోని చిత్ర విహార్ జుగ్గీ, ప్రీత్ విహార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జూన్ 18న మైనర్ బాలిక అదృశ్యమైనట్లు కేసు నమోదైనట్లు తెలిపారు. ఈ మేరకు ఢీల్లీ పోలీసులు బాలిక సెల్ ఫోన్ ఆధారంగా ముద్దనూరులో సిగ్నల్ చూపించడంతో ఢిల్లీ ఎస్ఐ ఇకరాబుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ వికాస్‌కుమార్, మహిళా కానిస్టేబుల్ హేమ ఇక్కడికి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. స్థానిక పోలీసుల సాయంతో గురువారం రాత్రి పెద్దదుద్యాల వద్ద ఉన్న కెమికల్ ప్లాంట్ నందు పనిచేస్తున్న వ్యక్తి బాలికను తీసుకువచ్చిన వ్యక్తి మొహ్మద్ రెహ్మాఎన్ ఢిల్లీ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. అదేవిధంగా కోర్టు కానిస్టేబుల్ దారా రమేష్ ఈ కేసులో విశయంలో కీలకపాత్ర పోషించి కనుగొన్నారని వారిని అభినందించారు.



### ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో

## మెరుగైన వైద్య సేవలు అందించాలి





**ప్రొద్దుటూరు, జూలై 05, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో భవిష్యత్తులో మరింగ మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం కానీ లంచగొండితనాన్ని సహించబోనని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సౌకర్యాలు తగినంత మందులు, వైద్యుల సేవల గురించి ఆయన రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని ప్రతి వార్డును తిరిగి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కావలసిన మౌళిక వసతులు, సిబ్బంది కొరత తదితర వాటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రిపై భిన్నమైన సమాచారం ఉందని కానీ నేడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తే మరి అంత అధ్వాన్న పరిస్థితుల్లో లేదన్న వాస్తవాన్ని ఆయన వెలిబుచ్చారు. కానీ ఆస్పత్రిలోనే పరిశుభ్రత మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి కాక ఇది పక్క జిల్లాల నుండి ఆసుపత్రికి రోగులు వస్తుంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పరిశుభ్రతలో కానీ రోగులను లంచం అడగడంలో కాని సిబ్బందిపై కఠినంగా వ్యవహరించాలని సూపర్డెంట్‌కు ఆయన ఆదేశించారు. ఏ చిన్న ఫిర్యాదు వచ్చిన తాను చర్యలకు వెనుకడనని హెచ్చరించారు. మన ప్రొద్దుటూరు వాసి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టం అన్నారు. ఇటీవలే ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను సిబ్బంది కొరతను ఆయన దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. మంత్రి ప్రొద్దుటూరు పర్యటనకు వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శింపజేసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రొద్దుటూరు పర్యటకు వచ్చినప్పుడు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని కోరానని తెలిపారు. చంద్రబాబు సానుకూలంగా స్పందించి తప్పకుండా మెడికల్ కళాశాల మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏదిఏమైన తెలుగుదేశం పార్టీ పాలనలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ ఆనంద్‌కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి

## మాజీ ఎమ్మెల్సీ బత్యాల పరామర్శ

**పుల్లంపేట, జూలై 05, ప్రభాతవార్త:**

పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్ట మలుపు వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటేష్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయుడు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళీలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రెడ్డిపల్లిలోని రెడ్డిపాక పెంచలయ్యకు సుమారు 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులను అత్యధిక ప్రాధాన్యతతో విచారణ చేయాలి

**- రౌడీషీటర్లపై నిఘా ఉంచాలి - అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రిమాండ్‌కు తరలించాలి - గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నేరస్థులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక టీంలు**

**కడప క్రైం, జులై 5, ప్రభాతవార్త:**

మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి అదృశ్యమైన వారి జాడ తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అదృశ్యమైన ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక టీంలు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి విచారించాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని ఎస్పీ ఆదేశించారు. గంజాయి పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, పరారీలో ఉన్న నేరస్థులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. దొంగతనాల నిరోధానికి గస్తీ ముమ్మరం చేయాలని ఎస్పీ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బెయిలబుల్ వారెంట్లను అమలు చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.









## నిబంధనల మేరకు ఉపాధి పనులు చేపట్టాలి

**దువ్వూరు, జూలై 05, ప్రభాతవార్త:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చట్ట ప్రకారం నిబంధనల మేరకు పనులు చేపట్టి వాటిని ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని ఉపాధి హామీ అడిషనల్ పీడీ నాగరత్నమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో 01-04-2023 నుండి 31-03-2024వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం విచారణ చేసింది. విచారణ అనంతరం శుక్రవారం ప్రజావేదికను నిర్వహించారు. 18వ సామాజిక తనిఖీలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 952పనులు జరగగా వాటికి 6కోట్ల 53లక్షల రూపాయలు అలాగే పంచాయతీ రాజ్‌లో 91పనులకు గాను కోటి 86లక్షలు మరొక శాఖ తరపున 25లక్షల రూపాయలు పనులు జరిగాయి. మొత్తం 8కోట్ల 42లక్షల రూపాయలపై సామాజిక తనిఖీ బృందం విచారణ జరిపింది. ఈ మొత్తం కూలీలకు చెందిందా లేదా పనులు కొలతల ప్రకారం ఉన్నాయా లేదా అలాగే మస్టర్‌లలో ఒకరి పేరు రాసి వేరొకరి పేరుతో డబ్బులు తీసుకున్నారా అనే విశయాలపై తనిఖీ బృందం విచారణ జరిపింది. అలాగే పంచాయతీ రాజ్‌లో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌లకు ఉపాధి నిధులు వినియోగించారు. వాటిపై కూడ విచారణ జరిపారు. చివరకు సామాజిక తనిఖీ బృందం 8కోట్ల 42లక్షలకు గాను కేవలం 25వేల 83రూపాయలు అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. ఈ మొత్తం మస్టర్‌లలో పొరపాట్లు ఇంకా ఇతర కారణాల వల్ల 25వేలు అక్రమాలు జరగగా వాటిని వెంటనే రికవరి చేసి ప్రభుత్వానికి జమ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలకు అవసరమైన పనులు చేయాలని వాటిలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రజావేదికలో డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్, ఎంపీడీఓ సుగుణ శ్రీ, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, క్వాలిటీ కంట్రోలర్ అధికారి విజయభాస్కర్, విజిలెన్స్ అధికారి యోగాంజనేయ రెడ్డి, ఏపీడీ జుబేదా బేగం, ఎస్సార్పీ భాస్కర్, ఏపీఓ డాక్టర్ వసంతకుమార్, ఈసి ఇందిరాప్రియాంక పాల్గొన్నారు.



## పట్టణంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**జమ్మలమడుగు, జులై 5, ప్రభాతవార్త:**



పట్టణంలో ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు తుడుమ్ ఎల్లయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణ కేంద్రంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు, ప్రజలకు ఆధార్ అప్‌డేట్ చాలా అవసరమన్నారు. కావునా అధికారులు స్పందించి ప్రజలు, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

## హెల్మెట్ ధరించండి.. సురక్షితంగా గమ్యాన్ని చేరండి

**కడప లీగల్, జులై 5, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఉపయోగించడంపై కడప న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ వాడడం సురక్షితం, హెల్మెట్ వాడకపోవడం చట్ట రీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలన్నారు. ఐఎస్ఐ మార్క్ గల హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురుషుల మరియు మహిళా ఉకేంద్ర కారాగార సూపరింటెండెంట్లు, డిస్ట్రిక్ట్ సబ్ జైల్ ఆఫీసర్, న్యాయవాదులు, పోలీసులు, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, వైద్యాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సాహెబ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, జులై 5, ప్రభాతవార్త:**



రాయచోటికి చెందిన మత గురువు, సర్కాజీ షర్పుద్దీన్ సాహెబ్ ఇటీవల గుండె సంబంధిత జబ్బుకు చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో మత గురువు షర్పుద్దీన్ సాహెబ్‌ని మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతుడు కావాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొలిమి హరూన్ బాషా, నియామత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మట్లివారిపల్లె విఆర్ఓ మృతి

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**



కురబలకోట మండలం మట్లివారిపల్లె విఆర్ఓ ముజీబ్ శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు ముజీబ్ మదనపల్లె, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల్లో విఆర్ఓగా పనిచేసి రెవెన్యూశాఖలో ప్రజలకు విశేష సేవలు అందించారు. ఆయన మృతిపట్ల రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు విఆర్ఓలు, ఆర్ఐలు, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

## అక్రమ గృహ మంజూరుపై విచారణకు ఆదేశాలు

**పులివెందుల రూరల్, జూలై 5, ప్రభాతవార్త :**

పులివెందులలో గత ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీలో అక్రమ గృహాల మంజూరుపై విచారణకు ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న ఆదేశాలు జారీ చేశారు. పులివెందుల జగనన్న కాలనీలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో పులివెందులలోని జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని గృహనిర్మాణశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న ఆదేశించారు.

## ముఖ్యమంత్రి వినతిలో ప్రత్యేకహోదా ప్రస్తావన లేకపోవడం శోచనీయం

**వేంపల్లె, జూలై 5, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత కాగా, ఇచ్చింది గోరంత అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు అనేక వరాలిచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రానికి సంజీవినిలాంటి ప్రత్యేకహోదాను నవ్యాంధ్రప్రదేశ్‌లో ఐదేళ్లపాటు అమలు చేస్తామని ప్రధాని పార్లమెంటులో ప్రకటన చేయగా పార్లమెంటు ఆమోదించిందన్నారు. అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయం అని చెప్పింది. నిన్న ముఖ్యమంత్రి ప్రధానికి ఇచ్చిన వినతిపత్రంలో ప్రత్యేకహోదా ప్రస్తావన లేకపోవడం శోచనీయం అన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు

**రామసముద్రం, జులై 5 ప్రభాతవార్త :**



మండలంలోని పెద్ద కురప్పల్లె పంచాయితీలో తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పాడి ఆవులకు ఉచిత చర్మవ్యాధి టీకాలు పశువైద్యాధికారిణి దివ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతూ పశువులకు జ్వరం, పుండ్లు, మేత మేయకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఈ టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్, దామోదర్‌రెడ్డి, శివారెడ్డి, బాబు, క్రిష్ణప్ప, రెడ్డప్ప, వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## నేడే కలికిరిలో జోనోసిస్ డే కార్యక్రమం

**కలికిరి, జులై 5, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలోని పాలెం, మేడికుర్తి తదితర ప్రాంతాల్లో శనివారం జోనోసిస్ డే నిర్వహించడం జరుగుతుందని కలికిరి ప్రాంతీయ పశువైద్యాధికారి డా.కె.వెంకట మునినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు రేబిస్ (పిచ్చుకుక్క వ్యాధి) టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుంది. జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు కావునా పెంపుడు కుక్కల దారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## జాబ్‌మేళాలో ఉద్యోగ అవకాశాలు పొందండి

**తంబళ్లపల్లె, జులై 5, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రంలోని శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐ మరియు పుంగనూరు ప్రభుత్వ ఐటీఐలలో శిక్షణ పొందిన పూర్వపు విద్యార్థులు ఈ నెల 8న పుంగనూరు ఐటీఐలో జరిగే జాబ్ మేళాలో పాల్గొని తమ ప్రతిభ ప్రదర్శించి ఉద్యోగ అవకాశాలు పొందాలని ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్వపు ఐటీఐలో శిక్షణ పొందిన విద్యార్థులతో పాటు ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిప్లమో మరియు డిగ్రీ పాసైన అభ్యర్థులు క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొని ఎంపికై ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్థులు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టుసైజు ఫొటోలు తమ వెంట తీసుకురావాలన్నారు. ఈ జాబ్ మేళాకు చెన్నై, హైదరాబాదు, బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో కోరారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించండి

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**



గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రాలు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా డయోరియా వ్యాధిపట్ల ప్రజలకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. అదే విధంగా ప్రజలు సమస్యలపై విన్నవించే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం ఎండిఓ భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల వేగవంతానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. నీటిఎద్దటి నివారణకు కూడా చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటరమణ, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హోదాలో తొలి సమావేశం

**పీలేరు, జూలై 05 ప్రభాతవార్త:**




నియోజకవర్గంలోని వాల్మీకిపురంకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ దిశగా గెలుపొంది తొలిసారిగా ఎమ్మెల్యే హోదాలో శుక్రవారం వాల్మీకిపురం రావడంతో ప్రజలు, కార్యకర్తలలో ఉప్పొంగిన ఉత్సావం, అడుగడుగున నీరాజనాలు పలుకుతూ ద్విచక్ర వాహనాలలో మండలంలోని గండబోయినపల్లె నుంచి వాల్మీకిపురం రైతు మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీ చేపట్టిన తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులుతో మూడు గంటలపాటు కొనసాగింది. అనంతరం వాల్మీకిపురం రైతు మార్కెట్ యార్డులో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలకు చమరగీతం పాడుతాం, స్వచ్ఛమైన రాజకీయాలు చేద్దామని నియోజకవర్గ అభివద్ధికి పాటుపడాలని కూటమి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నన్ను ఆశీర్వదించి శాసన సభ్యులుగా గెలిపించిన మీకు, మీకుటుంబ సభ్యులకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రతి కార్యకర్త సమస్యకు పరిష్కారమార్గం చూపిస్తానని ఈగెలుపు నాది కాదని మీ అందరిది అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారన్నారు.

# ఈనెల 7న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**రాయచోటి, జులై 5, ప్రభాతవార్త:**



ఈనెల 7న 2004-05 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ధర్మనాయక్, నాగార్జున, నాగరాజులు తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు టి.సుండుపల్లె హైస్కూలు 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు సూచించారు. వాట్సాప్ వేదికగా మూడు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆ సమయంలో విద్యా బోధన చేసిన టీచర్లను సాదరంగా ఆహ్వానించి గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకుంటామన్నారు. 2004-05 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, గురువులు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# స్లాబ్ బ్రిడ్జిని నిర్మించకుంటే ఆందోళన చేస్తాం

**వీరబల్లి, జూలై 05, ప్రభాతవవార్త :**



గత ప్రభుత్వంలో మంజూరైన వీరబలల్లి నుండి వంగిమళ్లకు పుల్లగూర గండి మీదుగా వెళ్లే మార్గంలో మాండవ్యనదిపైన స్లాబ్ బ్రిడ్జి నిర్మించుటకు రూ.7,85,00,000లు మంజూరు చేయడం జరిగింది. పనులను ప్రారంభించుటకు భూమి పూజ కూడా చేశారు. అయితే ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో అక్కడ స్లాబ్ బ్రిడ్జి బదులు పైపుల బ్రిడ్జి నిర్మించుటకు గత రెండు రోజుల నుండి పనులు చేపట్టారు. ఇది తెలుసుకున్న వంగిమళ్ల గ్రామ ప్రజలు పైపుల బ్రిడ్జి మాకొద్దని గతంలో మంజూరైన స్లాబ్ బ్రిడ్జినే నిర్మించాలని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వంగిమళ్ల, దిగువ రాచపల్లె గ్రామ పంచాయితీల ప్రజలు శుక్రవవారం నిర్మాణ పనులు దగ్గరికి వచ్చి పనులు వెంటనే ఆపకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు విలేఖర్లతో మాట్లాడుతూ ఇదంతా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రస్తుత ప్రభుత్వంతో మాట్లాడుకుని అదే డబ్బుతో పైపుల బ్రిడ్జి నిర్మించాలని పనులు చేపట్టారని తెలిపారు. కేవలం డబ్బులను దోచుకునేందుకే ఈ విధంగా బ్రిడ్జి నిర్బిస్తున్నారని వవారు వాపోయారు. ఈ విషయాన్ని సంబంధిత ఈఈ తో ఫోన్‌లో మాట్లాడగా 34 పైపులకు బదులు 80పైపులు పైగా ఏర్పాటు చేసి నిర్మిస్తున్నామని అది చాలా వరకు నిలిచి ఉంటుందని తెలిపారు. అయితే ప్రజలు మాత్రం స్లాబ్ బ్రిడ్జినే కావాలని పట్టుబట్టారు. అంతేగాకుండా అక్కడ కనీస లోతు కూడా తీయకకుండా నామమాత్రంగా పైపులు వేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రజలు తెలిపారు. గత 4, 5 సార్లు ఇలా పైపుల బ్రిడ్జి నిర్మించడం వలన అధిక వర్షాలు వస్తే బ్రిడ్జి కొట్టుకుపోయాయని మాకు స్లాబ్ బ్రిడ్జినే నిర్మించాలని లేకుంటే రెండు గ్రామాల ప్రజలు ఆందోళన చేస్తామని తెలిపారు.

# భూమిని కబ్జా చేసి రాత్రికి రాత్రే మామిడి చెట్ల పెంపకం





**వీరబల్లి, జూలై 05, ప్రభాతవవార్త :**

సాగులో ఉన్న గిరిజనుల భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసి రాత్రికి రాత్రే మామిడి చెట్లు నాటాడని మండలంలోని తాటిగుంటపల్లె పంచాయితీలో కొత్తపల్లెకు చెందిన గిరిజన బాధితులు మండల ఇన్‌చార్జి తాహాశీల్దారు నారాయణ స్వామికి ఫిర్యాదు చేశారు. వీరితో పాటు గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాధ నాయక్ గిరిజనులకు న్యాయం చేయాలంటూ తాహాశీల్దారుకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి అనే అతను గిరిజనుల దగ్గర 6 ఎకరాల డికెటి భూమిని కొలుగోలు చేసి కొనుగోలు చేసిన భూమిలో కాకుండా ఆ భూమికి ఆనుకొని ఉన్న 4 ఎకరాల భూమిని కబ్జా చేసి అందులో రాత్రికి రాత్రే మామిడి చెట్లు నాటినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొనుగోలు చేసిన భూమిలో కాకుండా అతనికి సంబంధం లేని భూమిని ఆక్రమించుకుని రాత్రికి రాత్రే ఇలా చెట్లు నాటడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. అనంతరం తాహాశీల్దారుతో బాధితులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 1732లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని గత 30 సంవత్సరాలుగా అనుభవించుకుంటూ వచ్చేవాళ్లమన్నారు. వర్షాధారం లేక ఆర్థికంగా వెనుకబడి ఉండి వర్షం పడినపుడల్లా ఉలవ, వేరుశనగ, కంది లాంటి పంటలను నండించుకుంటూ జీవనం సాగించేవాళ్లమన్నారు. గత సంవత్సరం ఈ సంవత్సరం వర్షాలు లేక భూమిని అలాగే ఉంచామన్నారు. కాగా గత 15రోజుల క్రితం ఒ దళిత మహిళ దగ్గర 6 ఎకరాలు డికెటి భూమిని కొనుగోలు చేసి ఆ భూమిని సాగు చేయకుండా పక్క భూమిని ఆక్రమించుకుని మామిడి మెక్కలు నాటితే ఎలా అని వాపోయారు. అందుకు స్పందించిన తాహాశీలల్దారు వెంటనే రాజగోపాల్ రెడ్డికి ఫోన్ చేసి వారి భూమి వారికే ఇవ్వాలని లేకుంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సంబంధిత విఆర్ఓను ఆ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితునికి న్యానం చేయాల్సిందిగా ఆదేశించారు.

# వైకాపా కార్యకర్తపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

**వేంపల్లె, జూలై 5, ప్రభాతవార్త :**

వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో శుక్రవారం సాయంత్రం వైకాపానేత, శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ ఎస్వి.సతీష్‌రెడ్డి అనుచరుడు వేంపల్లె అజయ్‌కుమార్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేశారు. బాధితుడు తెలిపిన మేరకు.. తనపై గుర్తు తెలియని వ్యక్తులు హాకీ స్టిక్స్, రాళ్లు, బండరాళ్లతో దాడి చేసినట్లు తెలిపారు. వేంపల్లె మండల టీడీపీ పరిశీలకుడు రఘునాథరెడ్డి, అతని కుమారుడు రవితేజరెడ్డిల మనుషులు దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. తీవ్ర గాయాలతో ఉన్న బాధితుడిని సతీష్‌రెడ్డి వర్గీయులు వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. పోలింగ్ రోజున జరిగిన ఓ సంఘటనకు సంబంధించి మనసులో పెట్టుకుని దాడి జరిగినట్లు సతీష్‌రెడ్డి వర్గం భావిస్తోంది. ఘర్షణకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. తీవ్ర గాయాలతో ఉన్న అజయ్‌రెడ్డిని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ ఎస్వి సతీష్‌రెడ్డి పరామర్శించారు. ఆసుపత్రి వద్ద భారీగా జనం గుమికూడారు.



## నీటిసరఫరాకు టిడిపి నాయకులు చర్యలు

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**



పట్టణంలోని 14వ వార్డులో నీటిసరఫరాకు టిడిపి నాయకులు నాగూర్‌వలి ప్రత్యేకచర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సహకారంతో మంచినీటిసరఫరా ప్రజలకు సక్రమంగా సరఫరా అయ్యేలా పైపులైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజులుగా వార్డులో పర్యవేక్షించి శుక్రవారం పైపులైన్ మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు ఇష్టానుసారం పైపులైన్ వేసుకోవడం వల్ల ప్రజలకు సకాలంలో మంచినీటిసరఫరా కాకపోయిందన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడంతో మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## దళితునిపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**



దళితునిపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలని దళితహక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. శుక్రవారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరికుమార్, సుదీర్ కుమార్ తన కార్యాలయంలో స్థానిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదీర్‌కుమార్ మాట్లాడుతూ మే 23న ములకలచెరువు మండలం సెంట్రల్‌స్కూల్ తిమ్మిరెడ్డిగారిపల్లెకు చెందిన దళితుడు సలాది జయకర్ ఎంబిటి రోడ్డులో వస్తుండగా అదే గ్రామం పెద్దమరువపల్లెకు చెందిన సురేష్‌రెడ్డి తన ద్విచక్రవాహనంలో సలాది జయకర్‌ను ఢీ కొన్నాడు. ఈ విషయంపై మాటామాటా పెరిగింది. దీంతో సురేష్‌రెడ్డి కులంపేరుతో దూషించి ఇక్కడే నిన్ను చంపుతానని బెదిరించినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జయకర్ ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో సురేష్‌రెడ్డి నాపై కేసుపెట్టిస్తావా అంటూ బాధితున్ని, భాదిత కుటుంబసభ్యులను బెదిరిస్తున్నారని దీంతో మదనపల్లె డిఎస్‌పికి దీనిపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కావున వెంటనే సురేష్‌రెడ్డిని అరెస్టు చేయాలని దళిత హక్కుల సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో మంచాల హరికుమార్, సోమశేఖర్, నిజాముద్దీన్, చౌడప్ప, వెంకటరమణ, సుబ్బన్నలు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి



**నిమ్మనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో ఎరువుల, విత్తన దుకాణాలను వ్యవసాయశాఖ జిల్లా అధికారి(ఏడిఏ) శ్రీలత ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల వ్యాపారులు విధిగా ప్రభుత్వ నిబందనలు పాటించాలని స్టాకు రిజిష్టర్లు, బిల్‌బుక్కులు విధిగా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, సిబ్బంది శ్రీకాంత్, కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలాజి ఫర్టిలైజర్స్ దుకాణంలో అనుమతులు లేని 37.65టన్నుల ఎరువుల అమ్మకాలను నిలపుదల చేయాలని ఆదేశించారు.

## మదనపల్లెలో డిఈఓచే విద్యాప్రదేశ్ ర్యాలీ




**మదనపల్లెక్రైం, జులై 5 ప్రభాతవార్త :**

పట్టణంలోని బసినికొండ వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా డిఈఓ శివప్రకాష్‌రెడ్డి శుక్రవారం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ బడికిరాని పిల్లలందరిని తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ప్రతి ఒక్క విద్యార్థి పై తరగతిలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలిస్తూనే ఉపాధ్యాయులు పనితీరుపై వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎస్టీయూ నాయకులు మధుసూదన్, ఫిజికల్ సైన్స్ పోరం అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు భాస్కరన్, ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పిలు,క్లస్టర్లు పాల్గొన్నారు.

## భారీ అక్రమ మద్యం, నాటుసారా ధ్వంసం

**మదనపల్లెక్రైం, జులై 5 ప్రభాతవార్త :**



అన్నమయ్యజిల్లా మదనపల్లె సబ్‌డివిజన్ పరిధిలో వివిధ రకాల కేసుల్లో పట్టుబడిన భారీ అక్రమ మద్యం, నాటుసారాను సీజ్ చేసి ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు ఆదేశాల మేరకు పట్టుబడిన 59కేసుల్లో సీజ్ చేసిన 2,83,050వేల రుపాయలు విలువ చేసే 31.22లీటర్లమద్యం, బాటిల్స్, 847.2 లీటనర్ల నాటుసారాను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మదనపల్లె ఎస్‌డిపిఓ జి.ప్రసాద్‌రెడ్డి, ఎస్ఈబి ఈఎస్ వి.శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సీజ్ చేసిన మద్యం, నాటుసారాను మదనపల్లె శివార్లలో డోజర్‌చే నేలమట్టం చేసినట్లు పేర్కొన్నారు.

## 3500లీటర్ల సారా ఊట ధ్వంసం

**పీలేరు, జూలై 05 ప్రభాతవార్త:**

అడిషినల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రాజకమల్ ఆదేశాల మేరకు పీలేరు ఎన్‌ఫోర్సుమెంట్ ఇన్స్‌పెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయచోటి నుంచి వచ్చిన స్పెషల్ టీమ్ అందరూ కలిసి పీలేరు ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరోస్టేషన్ పరిధిలోని జిల్లేళ్లమంద ఫారెస్టు ఏరియాలో నాటుసారాకి సంబంధించిన నాటుసారా బట్టీల మీద దాడులు నిర్వహించగా అక్కడ నాటుసారా తయారుచేయడానికి సిద్దంగా ఉంచిన మూడు ప్రదేశాలలో బెల్లపు ఊటను సుమారు 3500 లీటర్లు ధ్వంసం చేయడమైనదని లక్ష్మీనరసయ్య, ఎస్సై సిబ్బంది శేఖర్, సుధాకర్, సురేష్, రమేష్, చందు, నాగేంద్ర, శివ, సుదర్శన్‌రావు, సునీల్‌సుకుమార్‌లు పాల్గొన్నారు.



# వడ్డెరలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం



**కడప వైద్యవిభాగం, జులై 5, ప్రభాతవార్త:**
వడ్డెరల సంక్షేమ సంఘానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే మాధవిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఐఎంఏ హాల్లో వడ్డెర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం వడ్డెరులను అన్ని విధాలుగా విస్మరించి వారికి అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. మా ఆత్మీయులు బంధువుల కంటే ఎక్కువ వడ్డెర్లు అని కొనియాడారు. ప్రైవేటు పరంగా లేకుండా ప్రభుత్వంతో గనులలో రాళ్లు కొట్టేందుకు అనుమతి ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు బత్తల లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి చంద్రగిరి, నారాయణ అధ్యక్షత వహించారు. అంతకు ముందు వడ్డెర సంక్షేమ సంఘం సీనియర్ నాకులు గొడ్డలి గల రామచంద్రయ్య మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యేని, పొలిట్ బ్యూరో సభ్యుడిని వడ్డెర సంఘం నాయకులు, మహిళలు పూలమాలలతో దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు బత్తల జానకీరామ్, గంపా వీరయ్య, గోగుల శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, రాయచోటి రామకృష్ణ, మంజుల సుబ్బరాయుడు, బత్తల శ్రీనివాసులు, గోపి, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో వికలాంగుల విద్యార్థులకు

ప్లేట్లు, గ్లాసులతో పాటు పండ్లు, అన్నదానం కార్యక్రమం



**రాయచోటి గ్రామీణ, జులై 5, ప్రభాతవార్త:**
రాయచోటి వృక్ష రక్షణ సమితి వ్యవస్థాపకులు తులసిరెడ్డి కుమారుడు క్రాంతికుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని భవిత (వికలంగుల) స్కూలు నందు మానవతా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో వికలాంగుల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పండ్లుతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానవతా శాఖ అధ్యక్షులు గూడూరు ఖాదర్‌బాషా, సెక్రటరీ అంకం జయ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు, ఛైర్మన్ శివగంగారెడ్డి, గౌరవాధ్యక్షులు వెంకటరమణ, కో ఛైర్మన్ షకీల్, లయల్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకులు, జిల్లా జీఎల్టీ కో ఆర్డినేటర్ లయన్ హరినాథ్‌రెడ్డి, ఫాస్ట్ రిజన్ ఛైర్మన్ నారాయణరెడ్డితో పాటు సహిళిత ఉపాధ్యాయులు త్రిలోక్, జనార్ధన్, సిబ్బందితో కలిసి విద్యార్థులకు, ప్లేట్లు, గ్లాసులు, పండ్లు, అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. వారి కుమారుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా కోశాధికారి మురళీమోహన్, సభ్యులు సయ్యద్ అశ్రఫ్, షేక్ అల్లా బకాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యతో చిట్వేలి కూటమి నేతలు

**చిట్వేలి, జులై 5, ప్రభాతవార్త:**



టీడీపీ ఎమ్మెల్యేల కోటాలో నూతన శాసన మండలికి ఎన్నికైన టీడీపీ సీనియర్ రాజకీయ నేత సి.రామచంద్రయ్యను చిట్వేలి కూటమి నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ నివాసంలో కడపలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఏ పట్టభద్రుడైన సీఆర్‌సీ గతంలో టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన అపార అనుభవం, అన్ని అంశాలపై అనర్గళంగా మాట్లాడగల చాతుర్యం ఆయన సొంతమని చిట్వేలి మండల లీగల్ సెల్ ప్రెసిడెంట్ నాయుని బాలాజీ అన్నారు. రాజకీయంగా మరింతగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మాదినేని కనకరాజా, టీడీపీ నాయకులు పగడాల వెంకటేష్‌లు ఉన్నారు.

## బయనపల్లె ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ

: రూ.5లక్షలు విలువైన వెండి ఆభరణాలు అపహరణ

**బద్వేలు, జూలై 5 ప్రభాతవార్త :**
పట్టణ శివార్లలోని ప్రసిద్ధి గాంచిన బయనపల్లె ఆంజనేయ స్వామి దేవస్థానంలో చోరి జరిగింది. ఈ మధ్యకాలంలో ఈ దేవస్థానాన్ని గ్రామ ప్రజలు అభివృద్ధి చేయడమే కాకుండా ఉత్సవాల సమయంలో విలువైన ఆభరణాలు అలంకరించడంతో వీటిపై నిఘా వేసిన దొంగలు చాకచక్యంగా చోరీకి పాల్పడినట్లు సమాచారం. సుమారు రూ.5లక్షలు విలువైన వెండి వస్తువులను అపహరించినట్లు తెలుస్తోంది. సంఘటన జరిగిన తీరుపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విషయ తెలిసిన తర్వాత పోలీసులుచుట్టుపక్కల ప్రాంతాలలో నిఘా ఉంచారు. దొంగలు చోరీకి చాకచక్యంగా పాల్పడిన తీరుపై పోలీసులు నిఘా ఉంచారు. గతంలో కూడా అనేక సంఘటనలు జరిగాయి. కానీ పోలీసులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అక్కడక్కడా చోరీలు జరుగుతూఉన్నప్పటికీ మాత్రం దొంగలపై నిఘా వైఫల్యం కనపడుతోంది. నిత్యం పోలీసులు తిరుగుతున్నామని చెబుతున్నప్పటికీ ఎక్కడోచోట చోరీ జరగడం పరిపాటిగా మారింది. రాత్రి సమయాలలో పూర్తిగా నిఘాలోపించిందా అన్నట్లుగా కనిపిస్తోంది. బయనపల్లె ఆంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన చోరీపై దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా దుర్గమ్మ దేవాలయంలో విశేష పూజలు

**బద్వేలు అర్బన్, జూలై 5 ప్రభాతవార్త :**
పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి మరియు శివునికి ప్రత్యేక అభిషేకం మరియు ప్రదోష సమయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల పూలతో చేపట్టిన అలంకారం ఆకట్టుకుంది. అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యమ్రంలో విశేష సంఖ్యలో మహిళలు పాల్గొని కాయకర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం గుడి ఉత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేక మేళ తాళాలతో అశేష భక్తుల మధ్య కొనసాగింది. ప్రత్యేక ఉభయదాతలుగ దస్తగిరి, సునీత కుటుంబ సభ్యులు అమ్మవారి సన్నిధిలో వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాలు ఆలయ పూజారీ ప్రదీప్‌కుమార్ శర్మ అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటి సభ్యులు మార్కెట్‌యార్డు డైరెక్టర్ చంద్రశేఖర్, సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, ఇరిగేషన్ శాఖ ఏఈ ఊరిబిండి అశోక్ కుమార్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి,బీరం రవిశంకర్‌రెడ్డి, దర్శి సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణంతోపాటు పలువురు కమిటి సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ, ప్రసాదాలు అందించారు.





## ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు





**బద్వేలు అర్బన్, జూలై 5 ప్రభాతవార్త :**
పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీమహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, అంనేయ స్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజూ స్వామివారి సేవలో పాల్గొన్న యువ కమిటి నాయకులు స్వామి వారి సన్నిధిలో వైభవంగా వేదపండితులు మనోహరా చార్యులు, నరసింహాచార్యులు, హరిక్రిష్ణాచార్యులు, దినేష్ క్రిష్ణ, వెంకటేశాచార్యులు, పవన్‌కమార , అశోక్ ,అలాగే ఆలయఅర్చకులు వీరేశాచార్యులు, ఆలయ మేనేజర్ మాడపూరు వెంకరమణలతో పాటు పలువురిని స్వామివారి సన్నిధిలో పలువురిని శాలువా, పూలమాలలో ఘనంగా సత్కరించారు. ఆలయ బ్రహ్మోత్సవాలకు సహకరించిన సీనియర్ అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్, సతీమణి భారతీబాయి కుటుంబ సభ్యులకు ధన్యావాదాలు తెలియజేస్తూ స్వామివారిసన్నిధిలో పూలమాల అందజేశారు.

**కనువిందుగా స్వామివారి అలంకారం :** శ్రీ వారి నవమ వార్షిక ఉత్సవాలలో భాగంగా 5 రోజుల పాటు స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకారం చేసిన చిలంకూరుకు చెందిన సత్తారు జగదీష్ స్వామివారి పన్నిధిలో ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ గజమాల, శాలువాతో ఘనంగా కమిటి సభ్యులు సత్కరించారు. గత అనేక సంవత్సరాలుగా సా వ్వమవారికి బ్రహ్మోత్సవాలు, హనుమజ్జాయంతి, ముక్కోటి ఏకాదశిలాంటి పర్వదినాలలో సత్తారు జగదీష్ అలంకారాలు చేపడుతూ ఆలయ కమిటి అబివృద్ధికి పాలుపడాలని ఆకాంక్షించారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించండి



**ప్రొద్దుటూరు క్రైం, జులై 5, ప్రభాతవార్త:**
పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి వైద్యసిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మంచి వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ముడుపుల కోసం వేధిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలో ప్రజలకు ఎలాంటి వైద్య ససేవలు అందుతున్నాయి, ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ సక్రమంగా పని చేస్తున్నదా, డయాలసిస్ పేషెంట్లను సరిగా చూసుకుంటున్నారా అని డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పురిటలిపిల్లల వార్డులో పరిశీలించి ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయని, మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అధునాతన పరికరాలను ఉపయోగించి వైద్యం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు, వైద్యులు, నర్సులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో
## నైతిక విలువలతో కూడిన విద్యాబోధన

**పీలేరు, జూలై 05 ప్రభాతవార్తః**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(ఉర్దూ )లో గత ఐదేళ్లుగా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తోంది. మైనారిటీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. ఈ సందర్భంగా హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల ప్రతి తరగతికి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్ బోర్డు ద్వారా ఒత్తిడి, రహిత విలువల ఆధారిత విద్య, ఆధునిక పాఠ్యాంశాలను అందిస్తుంది. ప్రతి విద్యార్థికి రూ.15వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందుకుంటారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు, నోటుపుస్తకాలు, బెల్టులు, బూట్లు సాక్సులు అందించబడతాయి. శారీరక, మానసిక అభివద్ధిని ప్రోత్సహించడానికి రెగులర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెషన్‌లు నిర్వహించబడతాయి. మహిళా దినోత్సవం, బాలల దినోత్సవం, ఉపాధ్యాయుల దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, ఓటర్ల దినోత్సవం, నాథ్‌క్వానీ వంటి వివిద ముఖ్యమైన రోజులను జరుపుకుంటుంది. మైనారిటీ విద్యార్థులు తమ పాఠశాలలో చేరి తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని హెచ్ఎం కోరారు.

## నారా లోకేష్‌ను కలిసిన అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి గ్రామీణ, జులై 5, ప్రభాతవార్త:**



టీడీపీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును శుక్రవారం రాయచోటి మండల మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంగళగిరిలో మంత్రిని కలిసి ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ ఛైర్మన్ పదవికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామ సర్పంచిగా మండల మాజీ ఉపాధ్యక్షులుగా, రాయచోటి మండల టీడీపీ నాయకులుగా పార్టీ కోసం కృషి చేస్తున్నానని మంత్రి లోకేష్‌కు విన్నవించారు. అలాగే తన తల్లి సరోజమ్మ రాయచోటి మండల జడ్పీటీసీగా సేవలందించారని తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేశామని ఆయన దృష్టికి తెచ్చారు. ఇలా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న తమకు ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ ఛైర్మన్ పదవి అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేష్ బాబును కోరారు.


## సీజన్‌లో వచ్చే వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**మైదుకూరు జులై 5, ప్రభాతవార్త :**
చలికాలంలో వచ్చే ఫ్లూ, పొడిచర్మం,కీళ్ల నొప్పులు, జలుబు, ఆస్తమా మరియు కాలానుగుణంగా ప్రభావిత రుగ్మత వంటి సాధారణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది కనుక జాగ్రత్తగా ఉండాలని కమీషనర్ సూచించారు.వర్షాకాలంలో డెంగ్యూ వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాదుల ద్వారా ప్రమాదాన్ని పెంచుతుందని,ప్రతి సీజన్‌లో వ్యాది నివారణకు ఇంటిచుట్టు శుభ్రంగా ఉంచుకోవలసినదిగా చూచించారు. మునిసిపల్ కమీషనర్ చాంబర్ నందు శుక్రవారం అసిసెంటంటు ఇంజనర్, అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు, మండల విద్యాశాఖాదికారి మరియు ఎఎన్ఎంలు,శానటేషన్ సెక్రటరీలు మరియు ప్రజలందరికి అవగాహన కల్పించి డయోరియా మరియు ఇతర వ్యాదులు రాకుండా,అలాగే ఆరోగ్య సమస్యలు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా కోరారు

# ఎరువులు, మందుల దూకణాలు తనిఖీ

**దువ్వూరు, జూలై 05, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దువ్వూరులో శుక్రవారం ఎరువులు, మందుల దుకాణాలను వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఒక పురుగుమందు దుకాణాన్ని రసాయనిక ఎరువులు విక్రయించే దుకాణాన్ని పరిశీలించి వాటిలోని రికార్డులను తనిఖీ చేశారు. ఎరువులు నిర్ణీత ధరలకు విక్రయిస్తున్నారా లేదా పురుగుమందులు ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్ ప్రకారం విక్రయిస్తున్నారా లేదా అని విచారించాచరు. ఈ దాడుల్లో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కేఎంఈ ప్రసాద్, విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ ఎదురు బాష, మైదుకూరు ఏడీఏ కృష్ణమూర్తి, కడప జేడీఏ ఆఫీస్ ఏఓ గోవర్ధన్, మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనిఖీ చేసిన రెండు దుకాణాల్లో 80వేల రూపాయలు విలువ చేసే బయో పురుగుమందులను విక్రయించకుండా నిలుపుదల చేశామన్నారు. ఈ మందులు లైసెన్స్ ప్రకారం లేవని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. వీటిని తాత్కాలికంగా అమ్మకుండా నిషేధించామన్నారు. రసాయనిక, పురుగుమందుల చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాదారులు రైతులకు మేలైన నాణ్యత గల మందులు, ఎరువులు విక్రయించాలని అన్నారు. లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**ఖాజీపేట, జూలై 05, ప్రభాతవార్త:**
ఖాజీపేట మండలంలో అక్రమ లేఔట్ల కోసం మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న ఖాజీపేట సీఐ గురువారం అర్ధరాత్రి నాలుగు టిప్పర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. వివరాల్లోకి వెలితే గత కొంతకాలంగా నాగసానిపల్లె పరిసర ప్రాంతాల్లో మట్టిని గ్రావెల్‌ను ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు వాటిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. టిప్పర్లను సీఐ రామాంజులు అదుపులోకి తీసుకోవడంతో స్థానికులు హర్శం వ్యక్తం చేశారు.



## ఇరువురి అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు, జూలై 05, ప్రభాతవార్త:**



పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వ్యక్తి(45) ఆర్.టి.పి.పి నందు మరణించగా ఆ మృతదేహాన్ని మార్చురీ నందు ఉంచగా రెండు రోజులు గడిచిన ఎవరూ రాకపోవడంతో ఆర్.టి.పిపి పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అదేవిధంగా రాజుపాళెం మండలం గోపల్లె గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి భిక్షాటన చేస్తూ మరణించగా 4రోజులు గడిచిన ఎవరూ రాకపోవడంతో స్థానిక రాజుపాళెం పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, అహమ్మద్ హుస్సేన్, సెక్రటరీ నరేంద్ర, పోలీస్ సిబ్బంది చంద్రనాయక్, కృపాఅగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, శ్రీరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
అన్నమయ్య జిల్లా
రాయచోటి కలెక్టరేట్, రాయచోటి అర్బన్, రాయచోటి క్రైం, బి.కొత్తకోట, గుర్రంకొండ, కలకడ, కురబలకోట, పెద్దమండెం, సుండుపల్లె, మంగంపేట, వాయల్పాడు, పెద్దతిప్పసముద్రం
కడప జిల్లా
కడప కలెక్టరేట్, కడప అర్బన్, వల్లూరు, చెన్నూరు, కాశినాయన, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, యర్రగుంట్ల
మీ పూర్తి బయోడేటాతో 8వ తేది సోమవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086